మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 14-09-2025 | సంపుటి : 14 | సంచిక :99 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 14-09-2025 | Volume :14 | Issue:99 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## జీఎస్‌టీ హేతుబద్ధీకరణ నష్టంపై

# నివేదిక ఇవ్వండి



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) వస్తు, సేవల పన్ను (జీఎసటీ) రేట్ల హేతుబద్ధీకరణతో రాష్ట్రానికి వాటిల్లే ఆదాయ నష్టంపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖ పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. జీఎసటీ నూతన పన్నురేట్లు ఈ నెల 22 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయని, దీని ప్రభావం రాష్ట్రంపై ఎలా ఉంటుందనేది క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉందన్నారు. పన్ను ఎగవేతదారుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

# కాంగ్రెస్‌లో మళ్లీ రచ్చ రచ్చ

హనుమకొండ, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) మంత్రి కొండా సురేఖ , కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య వివాదం ముదిరింది. మంత్రి, ఎమ్మెల్యే మధ్య భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ చిచ్చురేపింది. మంత్రి కొండా సురేఖ వ్యవహారశైలిపై మండిపడ్డారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. తాము ఏది చేసినా నడుస్తోందని మంత్రి కొండా సురేఖ అనుకుంటున్నారని ధ్వజమెత్తారు ఎమ్మెల్యే నాయిని. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా భద్రకాళీ ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారు..? అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా..? అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటీ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికీ..? అని నిలదీశారు ఎమ్మెల్యే




నాయిని. తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని వార్నింగ్ ఇచ్చారు. మంత్రి అంటే అందరినీ సమన్వయం చేయాలని సూచించారు. మంత్రి కొండా సురేఖ తీరుపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే, టీపీసీసీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు. గతంలో కూడా టీపీసీసీ వరంగల్ కాంగ్రెస్ నేతల మధ్య విభేదాలు రాకుండా చూసుకోవాలని సూచించింది. కానీ తిరిగి పార్టీలో ముసలం పుట్టడంతో టీపీసీసీ నిర్ణయంపై వరంగల్ కాంగ్రెస్ నేతలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# నా మాటలు వక్రీకరించారు



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు. "పోటీ చేసిన సందర్భంలో ఎవరు గెలుస్తరో తెలియదు. గెలిచిన పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో తెలియదు. అధికారంలోకి వచ్చినా హామీలను నెరవేరుస్తామో లేదో తెలియదు. కాబట్టి నేను ఎలాంటి హామీలు ఇవ్వను. నిజాయితీగా కష్టపడి పనిచేస్తాను. నేను ఎన్నికల ప్రచారంలో ఏనాడూ హామీలు ఇవ్వలేదు. గెలిచిన తర్వాత అన్ని పనులూ చేశాను. నేను చేసిన పనులు చూసే ప్రజలు నన్ను ఆరు సార్లు గెలిపించారు" అని మాత్రమే తాను చెప్పానన్నారు. సందర్భాన్ని వదిలేసి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని జూపల్లి ఆరోపించారు. ఎవరెంత అసత్య ప్రచారం చేసినా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండడం ఖాయమని చెప్పారు. ప్రభుత్వం రేపో, మాపో కూలిపోతుందంటూ కేటీఆర్ ఏ ప్రాతిపదికన అన్నారని ఆయన ప్రశ్నించారు. ఎవరూ ఏ పార్టీలోనూ చేరలేదని, ఎవరైనా పార్టీ మారితే స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి సున్నా వచ్చిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ కనుమరుగవుతుందని జూపల్లి జోస్యం చెప్పారు.

# సింగరేణి చరిత్రలో తొలిసారి..

## మహిళల కోసం ప్రత్యేక అవకాశం, ఏడో తరగతి పాస్ అయితే చాలు!




హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) తెలంగాణలోని సింగరేణి కోల్ మైన్స్ కంపెనీ.. మహిళా ఉద్యోగులకు మైనింగ్ రంగంలో ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పించింది. సింగరేణి చరిత్రలోనే మొట్టమొదటిసారిగా మహిళలను నేరుగా భారీ యంత్రాల ఆపరేటర్లుగా ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేయడానికి ఆహ్వానం పలికింది. మహిళా సాధికారతను పెంపొందించడం.. పురుషులతో సమానంగా మహిళలకు కూడా అవకాశాలను కల్పించడంలో భాగంగా తీసుకున్నామని ఈ నిర్ణయం సింగరేణి చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం స్పష్టం చేశారు. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు.. ఈ భారీ యంత్రాల ఆపరేటర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఇక సింగరేణి ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల్లోని భారీ మెషీన్లపై పనిచేసే ఆపరేటర్లుగా నియమించేందుకు.. మహిళా ఉద్యోగుల వయసు 35 ఏళ్లలోపు ఉండాలని సంస్థ పేర్కొంది. మరోవైపు.. కనీసం ఏడవ తరగతి పాస్ అయి ఉండాలని తెలిపింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారికి టూవీలర్ లేదా ఫోర్ వీలర్ వాహనాలు నడిపేందుకు అవసరమైన వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని వెల్లడించింది. అయితే 2024 ఆగస్టుకు ముందే లైసెన్స్ పొందిన వారికి ప్రాధాన్యత కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఉద్యోగాలకు అప్లై చేసుకునేవారు.. దానికి తగ్గ శారీరకంగా సామర్థ్యం కలిగి ఉండాలని తెలిపింది. ఇక అప్లికేషన్లను సంబంధిత గని మేనేజర్, డిపార్ట్‌మెంట్ హెడ్ లేదా జనరల్ మేనేజర్‌కు

2లో

# ఫార్ములా ఈ కార్ రేసు కేసులో సంచలనం

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో కీలక పురోగతి వచ్చింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ సహా పలువురు నిందితులు ఉన్న ఈ కేసులో ఇప్పటికే సమగ్ర దర్యాప్తు చేపట్టిన ఏసీబీ.. రిపోర్ట్‌ను తయారు చేసింది. ఈ రిపోర్ట్‌ను తాజాగా విజిలెన్స్ కమిషన్‌కు అందించింది. దీంతో ఈ రిపోర్ట్‌పై రెండు రోజుల్లో ఫైనల్ నిర్ణయం తీసుకోనున్న విజిలెన్స్ కమిషన్.. ఆ తర్వాత దీనిపై సమగ్ర నివేదికను తెలంగాణ ప్రభుత్వానికి అందించనుంది. అక్కడి నుంచి ఆమోదం రాగానే.. వెంటనే నిందితులపై చర్యలు తీసుకునేందుకు




ఏసీబీకి అనుమతులు లభించనున్నాయి.ఇక ఈ ఫార్ములా ఈ కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్ %ూ%1గా ఉన్నారు. ఇక సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ %ూ%2గా.. హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి %ూ%3గా.. మరో ఇద్దరు %ూ4,ూ%5 నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ

2లో

# మణిపూర్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం..

ఇంఫాల్: సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) భారతదేశ ప్రగతికి మణిపూర్ కీలక స్తంభమని, ధైర్యవంతులు, దృఢసంకల్పానికి ప్రతీక ఈనేల అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి కొండలు వెలకట్టలేని ప్రకృతి వరప్రసాదమని, ప్రజల కఠోర పరిశ్రమకు సంకేతాలని కొనియాడారు. మణిపూర్ ప్రజల స్ఫూర్తికి సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. మణిపూర్‌లో నూతన ఉషోదయం ప్రారంభం కానుందని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని, వారికి కేంద్రం బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. మణిపూర్‌లో శనివారంనాడు పర్యటిస్తున్న ప్రధాని జాతుల



ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్‌లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. 2023లో ఘర్షణల తర్వాత రెండేళ్లకు ప్రధాని రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. శాంతిభద్రతల పునరుద్ధరణకు కేంద్రం కట్టుబడి ఉందని బాధిత కుటుంబాలకు ప్రధాని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. చురాచంద్‌పూర్‌లో రూ.7,300 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి

2లో

## సింగరేణి చరిత్రలో తొలిసారి.. మహిళల కోసం ప్రత్యేక అవకాశం, ఏడో తరగతి పాస్ అయితే చాలు!

అందించాలని తేల్చి చెప్పింది.ఇక భారీ యంత్రాల ఆపరేటర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలను జనరల్ మేనేజర్ సీపీపీ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ మొదట పరిశీలించనుంది. ఆ తర్వాత వారిలో నుంచి ఎంపిక చేసిన అభ్యర్థులను సిరిసిల్లలోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్‌లో ట్రైనింగ్ అందించనున్నారు. ట్రైనింగ్ తర్వాత వారికి ఒక పరీక్షను నిర్వహించి.. అందులో పాస్ అయిన వారిని సీనియర్ ఎపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరీ-5గా నియమించనున్నారు. ఆ తర్వాత ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయో గుర్తించి.. ఆయా ప్రాంతాల్లో వారికి ఉద్యోగాలు కల్పించనున్నారు.

తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా మహిళలకు మైనింగ్ రంగంలో సమాన అవకాశాలు కల్పించడంలో సింగరేణి సంస్థ ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లయింది. అయితే ఆసక్తి, అర్హత ఉన్న మహిళా ఉద్యోగులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం సూచించింది.

## ఫార్ములా ఈ కార్ రేసు కేసులో సంచలనం

అధికారులు ప్రశ్నించారు. ఈ క్రమంలోనే గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ ఫార్ములా ఈ కారు రేసింగ్‌లో భారీగా అవినీతి జరిగినట్లు ఏసీబీ ఆరోపిస్తోంది. ఈ కేసులో క్విడ్ ప్రోకోను అధికారులు స్పష్టమైన సాక్షాధారాలతో నిరూపించినట్లు తెలుస్తోంది.ఫార్ములా ఈ కార్ రేసు కోసం స్పాన్సర్‌షిప్ చేసిన సంస్థ నుంచి.. ఈ రేస్ నిర్వహించిన సంస్థకు రూ.44 కోట్లు చెల్లింపులు జరిగినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. దానికి బదులుగా ఆ స్పాన్సర్‌షిప్ సంస్థ నుంచి రూ.44 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్‌ను బీఆర్ఎస్ తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే విజిలెన్స్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరిన తర్వాత.. తిరిగి ఏసీబీకి ఆ రిపోర్ట్ చేరనుంది. ఇందులో కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి వంటి నిందితుల ప్రాసిక్యూషన్‌పై తుది నివేదిక ఉండనుండటం గమనార్హం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 ఫిబ్రవరిలో హైదరాబాద్ హుస్సేన్ సాగర్ వద్ద ఫార్ములా ఈ కార్ రేస్‌ను నిర్వహించారు.ఎలక్ట్రిక్ కార్ల రేసింగ్ కోసం బ్రిటన్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్, హైదరాబాద్‌కు చెందిన గ్రీన్‌కో సిస్టర్ కంపెనీ ఏస్ నెక్ట్స్ జెన్.. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్(ఎంఏయూడీ) మధ్య 2022 అక్టోబర్ 25వ తేదీన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం 3 ఏళ్ల పాటు నాలుగు సీజన్లకు గాను రూ.600 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగానే హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాల్లో సీజన్ 9, 10, 11, 12 కోసం ట్రాక్ నిర్మాణం సహా ఇతర మౌలిక సదుపాయాలను ఎంఏయూడీ ఏర్పాట్లు చేయాల్సి ఉంది.2023 ఫిబ్రవరి 11వ తేదీన సీజన్ 9ను నిర్వహించగా.. పలు కారణాల వల్ల ఏస్ నెక్ట్స్ జెన్, ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థల మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయి. దీంతో ఫార్ములా ఈ ఆపరేషన్స్‌కు చెల్లించాల్సిన డబ్బును చెల్లించకపోవడంతో.. ఆ సంస్థ కార్ రేసింగ్‌లను నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. ఈ క్రమంలోనే ఆ సమయంలో తెలంగాణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాలతో.. ఐఏఎస్ అర్వింద్ కుమార్ ఫార్ములా ఈ ఆపరేషన్స్, ఎంఏయూడీ మధ్య 2023 అక్టోబర్ 30వ తేదీన మరో కొత్త ఒప్పందం చేసుకున్నారు. ఈవెంట్ నిర్వహణ కోసం స్పాన్సర్ ఫీజు, ట్యాక్స్‌లు కలిపి మొత్తం రూ.110 కోట్లు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నారు. కార్ రేసింగ్ నిర్వహణ కోసం మున్సిపల్ సర్వీసెస్, సివిల్ వర్క్స్ కోసం మరో రూ.50 కోట్లు ఖర్చు చేసే విధంగా ఒప్పందం చేసుకున్నారు.

## మణిపూర్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం.. మోదీ భరోసా

శంకుస్థాపన చేశారు. వీటిలో మణిపూర్ అర్బన్ రోడ్లు, డ్రైనేజీలు, అసెట్ మేనేజ్‌మెంట్ ఇన్వాల్వ్‌మెంట్ ప్రాజెక్టు, 5 నేషనల్ హైవే ప్రాజెక్టులు, మణిపూర్ ఇన్ఫోటెక్ డవలప్‌మెంట్ ప్రాజెక్టు, తొమ్మిది ప్రాంతాల్లో వర్కింగ్ ఉమన్ హాస్టళ్లు ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, మణిపూర్‌ను అభివృద్ధి బాట పట్టిస్తామని చెప్పారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఇక్కడకు వచ్చిన ప్రజల ప్రేమకు తాను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. భారీ వర్షాల కారణంగా హెలికాప్టర్‌లో రాలేకపోయానని, రోడ్డు మార్గంలో వచ్చానని చెప్పారు. అదికూడా మంచిదే అయిందని, మణిపూర్ యువకులు, పెద్దలు తమ చేతుల్లో త్రివర్ణ పతాకాలతో కనిపించారని, ఈ క్షణాలను తాను జీవితంలో మరిచిపోలేని అన్నారు.

## తెలంగాణ వియోచన దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకుల కార్యకర్త సమావేశం

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లోని దేవరుప్పుల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్ సందర్భంగా మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు , మండల వ్యాప్తంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలోని, జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్, సేవ పక్షం కన్వీనర్ నరసింహ చారి సీనియర్ నాయకులు కొత్త సత్తిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పెద్ద గౌని రాజు, మండల ప్రధాన కార్యదర్శిలు పన్నీరు రాజు, చిలుకాని శీను, ఉపాధ్యక్షులు గణేష్, ఇల్లందుల భాస్కర్, రామగిరి గణేష్, ఉప్పునూతల నాగరాజు, కారు పోతుల సందీప్ గౌడ్, రాజు గౌడు తదితరులు,పాల్గొన్నారు,



## ధ్వంసమయిన పూలే విగ్రహాన్ని యదాస్థానంలో పునర్నిర్మించాలి : కొత్తగట్టు మల్లన్న

**తిరుమలగిరి( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో నిన్న జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసం జరిగిన విషయంపై
రాజకీయ నాయకులు, మేధావులు, వివిద సామాజిక సంఘ నాయకులు కొత్తగట్టు మల్లన్న గారి నివాసం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పూలే అధ్యయన వేదిక కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న మాట్లాడుతూ తిరుమలగిరి మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ వద్ద "జ్యోతిరావు పూలే అధ్యయన వేదిక" ఆధ్వర్యంలో 2008 నవంబర్ 28న జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేసి రాష్ట్ర ,దేశ స్థాయి రాజకీయ ప్రముఖులు ఆవిష్కరించడం జరిగినది. సదరు విగ్రహానికి వాహనాల చేత ఏ విధమైన ఇబ్బందులు రాకుండా కావలసిన రక్షణ వలయం ఏర్పాట్లు చేయడం జరిగినది. తేదీ 12.09.2025న శుక్రవారం నాడు సుమారు సాయంత్రం 4 గంటల 30 నిమిషాల నుండి 5 గంటల మధ్యలో మోత్కూరు నుండి తొర్రూర్ రోడ్డు వైపు వెళ్తున్న డోజర్ వాహనం నెంబర్ ఏపీ0413జి6122 మరియు జనగాం రోడ్డు నుండి సూర్యాపేట రోడ్డు వైపు వెళ్తున్న లారీ నెంబర్ ఏపీ07టిడి2259 గల వాహన డ్రైవర్ల అతివేగంగా నడపడం మూలంగా అక్కడ ప్రతిష్టించబడిన జ్యోతిరావు పూలే విగ్రహం ఐరన్ మెట్లు కూలిపోయినాయి, విగ్రహం పూర్తిగా ధ్వంసం అయింది, మెట్లు తిరిగి ఉపయోగం లేకుండా ఉన్నవి. జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసం కావడంతో మా జ్యోతిరావు పూలే అధ్యయన వేదిక మనోభావాలు పూర్తిగా దెబ్బతిన్నాయి అని అన్నారు.

ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ అధికారులు బాధ్యులపై చర్యల తీసుకొని మాకు న్యాయం చేయవలసినదిగా మరియు సదర్ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అదే స్థలంలో పున:ప్రతిష్ట చేయవలసినదిగా ఆయన డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో
జ్యోతిరావు పూలే అధ్యయన వేదిక కన్వీనర్
శ్రీ కొత్తగట్టు మల్లయ్య
మాజీ ఎంపీపీ తిరుమలగిరి. బిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్, ఎమ్మార్పీఎస్



సీనియర్ నాయకుడు కందుకూరి సోమన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాం ప్రభు, బిజెపి జిల్లా నాయకులు ఎల్సోజు దీన్ దయాల్, సిపిఐ డివిజన్ కార్యదర్శి ఎల్లంల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము గౌడ్, రజక సంఘం నాయకులు పులిమామిడి వెంకన్న మరియు వాడపల్లి సోమనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు చింతకింది మురళి, బలిజ సంఘం నాయకులు ఆరాని సోమరాజు, ఎం సి పి ఐ యు నాయకులు నలుగురి రమేష్, బైండ్ల సంఘం నాయకులు కందుకూరి వెంకన్న, యాదవ సంఘం నాయకులు కడెం మల్లయ్య, లంబాడ సంఘ నాయకులు భూక్య విజయ్ కుమార్, జై భారత్ నాయకులు దుస్సా రామ్మూర్తి, మున్నూరి కాపు సంఘ నాయకులు పసునూరి శ్రీనివాస్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి కాసిం, బీసీ సంక్షేమ శాఖ నాయకులు వంగరి బ్రహ్మం, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తగట్టు రాజు, బిఆర్ఎస్ నాయకులు బుషిపాక ఉదయ్ కుమార్ తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లోనే చైన్ స్నాచింగ్ దొంగని పట్టుకున్న ఘట్కేసర్ పోలీసులు




**ఘాట్ కేసర్ ,సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ని అంకుశాపూర్ లో రెండు రోజుల క్రితం ఒక వృద్ధురాలు దగ్గర చైన్ స్నాచింగ్ చేసిన కేసును పరిశీలిస్తున్న ఘట్కేసర్ పోలీసులు చైన్ స్నాచర్లని గణపురం పరిసర ప్రాంతాల్లో పట్టుకొని పోలీస్ రిమాండ్కు తరలించడం జరిగింది. వివరాల్లోకెళ్తే జనగామ జిల్లా లింగాల పురం కు చెందిన కెవిడి గణేష్ 22 అన్నజిగూడ లో ఉంటూ దివ్య నగర్ లో నల్లమల్ల రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫోర్త్ ఇయర్ చదువుతున్నాడు, పార్ట్ టైం గారు అప్పుడు బాగున్నాడు జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నేరుట్ల గ్రామానికి చెందిన రాగులు లక్ష్మణ్ 22 కూలి పని చేసుకుంటారు వీరిద్దరు చిన్నప్పటి నుంచి స్నేహితులు, లోన్ ఆప్ లకు బెట్టింగ్లకు చెడువాసనాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం దొంగతనాల వృత్తిని ఎంచుకున్నారు, యూట్యూబ్ లో దొంగతనానికి ఎలా పాడుకోవాలో చూసి, రెండు రోజుల క్రితం అంకుశాపూర్ లో ఒక వృద్ధురాలు దగ్గర దొంగతనం చేసిన ఐదు తులాల బంగారాన్ని జనగాంలోని ముత్తూట్ ఫైనాన్స్లో తాకట్టు పెట్టినట్టు రసీదు ను స్వాధీనం చేసుకున్నారు, ముద్దాయిల దగ్గర నుంచి ఒక బైకు, ఐఫోన్ స్వాధీనం చేసుకుని, రిమాండ్ తరలించారు. 48 గంటల్లో పోలీసులు చేదించడాన్ని ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్స్ లో ఎస్ హెచ్ ఓ బాలస్వామి, డిఐ శ్రీనివాస్, ఎస్సై హీన, క్రైమ్ టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## చెరువుల సంరక్షణ అందరి బాధ్యత : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చెరువు అభివృద్ధికి కృషి చేస్తూ సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులను చేపడుతున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు సుందరీకరణ , సంరక్షణ,అభివృద్ధి పనులకు రూ.1 కోటి 93 లక్షలతో చేపడుతున్న పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దకుడి చెరవులో కలుషిత నీరు కలువకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చెరువు అలుగు వరకు డ్రైనేజీ వ్యవస్థ మళ్లింపు కాల్వ నిర్మాణం పనులలో వేగం పెంచాలని అన్నారు. పనులు నాణ్యత ప్రమాణాలతో ఎక్కడా రాజీపడకుండా చేయాలన్నారు. చుట్టు పక్కల కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తాసుకోవాలని, ప్రజలకు, చెరువు చుట్టు పక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు,మహిళలు తదితరులు



పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష

### సంఘీభావం తెలిపిన మేడ్చల్ ఎంపీ ఈటెల రాజేందర్






**ఘట్కేసర్ సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో నాలుగో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష. నాలుగవ రోజు దీక్షకు సంఘీభావంగా మేడ్చల్ ఎంపీ ఈటెల రాజేందర్ వచ్చి తన సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం తాను మాట్లాడుతూ రైతులకు అన్నివేళలా అండగా ఉంటానని, ఘట్కేసర్ రైతులకు రుణమాఫీ అయ్యేలా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడతానని అన్నారు. త్వరలో రుణమాఫీ అయ్యేలా చూస్తానని సభాముఖంగా తెలిపారు. ఈ దీక్ష శిబిరంలో కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, కట్ట మధుసూదన్ రెడ్డి, రమేష్ నాయుడు, పోలు భాస్కర్ గౌడ్, వంచ స్వప్న, బండిరాల సాయిరాం, కే నరేందర్ రెడ్డి, రేఖ సోనియా, ఎర్రోళ్ల మురళి, పాల్గొన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి భారీ వర్షం లో కూడా వర్షానికి లెక్కచేయకుండా దీక్షా స్థలంలోనే ఉన్న రైతు రుణమాఫీ సాధన సమితి సభ్యులు. నాలుగవ రోజు దీక్షకు సంఘీభావంగా బండారి శ్రీనివాస్ గౌడ్, పన్నాల కొండల్ రెడ్డి, చందుపట్ల వెంకట్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, కొమ్మిడి శోభా దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ అలర్ట్..! హైదరాబాద్‌లో భారీ వర్షం.. ఈ ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్..?

తెలుగు రాష్ట్రాల్లో కొన్నిరోజులుగా కామ్‌గా ఉన్న వరుణుడు మళ్లీ విరుచుకుపడుతున్నాడు. పలు జిల్లాల్లో మళ్లీ కుండపోత మొదలైంది. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. లోలెవల్ వంతెనలపైనా నీళ్లు చేరడంతో బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేశారు పోలీసులు.
ఇటు హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం కొనసాగుతోంది. రాబోయే గంటల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వచ్చే రెండు గంటల్లో ఎల్‌బీ నగర్, ఉప్పల్, హయత్‌నగర్ ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం తెలిపింది. ముఖ్యంగా నగరంలోని దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో చార్మినార్, రాజేంద్రనగర్, సరూరునగర్, బాలాపూర్, వనస్థలిపురం, హయత్‌నగర్, ఉప్పల్, కాప్రా ప్రాంతాల్లో తీవ్ర వర్షం కురిసే అవకాశం ఉందన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయాలు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 13)**యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సందట్లో సడేమియాలగా యూరియా విక్రయదారులు రైతుల అవరాలను ఆసరాగా చేసుకొని అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. నాగారం మండల కేంద్రంలో పీఏసీఎస్ కేంద్రం లేకపోవడంతో ప్రభుత్వం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రానికి యూరియాను సరఫరా చేస్తుంది. రైతులకు రూ.266.50కే యూరియాను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే రవాణా చార్జీలు భరించి యూరియా సరఫరా చేస్తుంది. కానీ సదరు విక్రయదారు రవాణా చార్జీ, హమాలీ చార్జీలంటూ యూరియాను రూ.300 నుంచి రూ.310లకు రైతులకు విక్రయిస్తున్నారు. అయినా రైతులు యూరియా దొరికితే చాలు అన్నట్లుగా అధిక ధరైన సరే కొనుగోలు చేస్తున్నారు. అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వం అందిస్తున్న ధరలకు యూరియాను అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. మా దృష్టికి రాలేదు: ఏఓ కృష్ణకాంత్

ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్‌ను వివరణ కోరగా యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి రాలేదని తెలిపారు. యూరియా లోడ్ వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అక్కడే ఉంటూ రైతులకు యూరియా సరఫరాచేస్తున్నామని తెలిపారు.

# నేడు క్రీడాకారుల టోర్నమెంట్ సెలక్షన్స్



**వేలేరు , సెప్టెంబర్ 13( నమస్తే హైదరాబాద్):** వేలేరు ధర్మసాగర్ జోన్ సెలక్షన్స్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు అజీజ్ ఖాన్ గారు మరియు ప్రధాన కార్యదర్శి ఆకుల సారంగపాణి గారి ఆదేశాల మేరకు ఈ రోజు వేలేరు మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో బాల బాలికల సెలక్షన్స్ హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రటరీ సద్దాం హుస్సేన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

ఇక్కడ సెలెక్ట్ అయిన క్రీడాకారులు

సెప్టెంబర్ 14- 9- 2025 ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ (మాణిక్య పూర్) గ్రామపంచాయతీ గ్రౌండ్ లో ఈ టోర్నమెంట్ సెలెక్షన్స్ జరుపబడును. హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవనీయులు మహమ్మద్ అజీజ్ ఖాన్ గారి ఆదేశాల మేరకు బీమదేవరపల్లి జోన్ సెక్రెటరీ సునీల్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించబడును. ఇందులో పాల్గొనే క్రీడాకారులు 16సంవత్సరాలలోపు బాలబాలికలు 55 కిలోలు, సంవత్సరాల వయసు 30-11-2009లోపు ఉండవలెను. ఈ టోర్నమెంట్ లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు సెప్టెంబర్ 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, జోన్ అధ్యక్ష, కార్యదర్శులు, పి ఈ టి లు పాల్గొన్నారు

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ సెలబ్రేషన్స్






**ఉప్పల్, సెప్టెంబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో ఫ్రెషర్స్ పార్టీ శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాలేజీ కరస్పాండెంట్ రెవెరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి , అధ్యాపక వర్గం హాజరయ్యారు.మొదటగా ఫస్ట్ ఇయర్ విద్యార్థులు అందించిన ఆతిథ్యాన్ని సీనియర్లు స్వాగతించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా మిస్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అందజేశారు.తరువాత రెవెరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాశ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, క్రమశిక్షణ, నిబద్ధత, మరియు విద్యార్థి జీవితంలో ఉన్నతమైన లక్ష్యసాధన ప్రాముఖ్యతను వివరించారు.చివరగా విద్యార్థులు అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాలి: ఉదయభాను చీబ్

## - నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చీబ్ జీ ను సత్కరించిన అరుణ్ కుమార్ పటేల్



**ఉప్పల్, సెప్టెంబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** యూత్ కాంగ్రెస్ బలోపేతానికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాలని నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చీబ్ జీ సూచించారు.గాంధీభవన్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయ్ భాను చీబ్ జీ ను ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా యూత్ కాంగ్రెస్ అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ ప్రథమ స్థానంలో నిలిచి అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాపూర్ ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్






**ఉప్పల్, సెప్టెంబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ ఈస్ట్ అన్నపూర్ణ కాలనీ లో సీనియర్ సిటిజన్స్, మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సోషల్ జస్టిస్,గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అండ్ డిసబిలిటీ ఆఫ్ పర్సన్స్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త సౌజన్యంతో డా.షిఫా,నర్స్ శాంతి నేతృత్వంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 100కు పైగా సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమము గత మూడు సంవత్సరాల నుంచి అన్నపూర్ణ కాలనీలో నిర్వహిస్తున్నారు .ముఖ్య అతిథులుగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ ,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పిఎస్ఎన్ చౌదరి లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సుజువుగా కొనసాగాలని కాలనీ ప్రెసిడెంట్ డా. కటర్ల శేఖర్ బాబు కోరారు.

# విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా శేష బ్రహ్మచారి

**నమస్తే హైదరాబాద్):** విధేయత.. పార్టీ పట్ల నిబద్ధత గా పనిచేసిన నేతకు కూటమి ప్రభుత్వంలో అరుదైన గౌరవం లభించింది. పర్చూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , బీసీ సెల్ నేత కోడూరి శేష బ్రహ్మచారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర డైరెక్టర్ గా నియమించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శేష బ్రహ్మచారికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు తెలిపారు.



# జై కిసాన్ క్లస్టర్ మీటింగ్ బొల్లాపల్లి లోజరిగినది -అనిల్ కుమార్




**నమస్తే హైదరాబాద్):** బోల్లపల్లి మండలంలో జై కిసాన్ పాస్టర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది మీటింగ్లో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆర్గనైజేషన్ సంబంధించి ఒక్కొక్క గ్రామంలో వంద మంది కుటుంబాలను జై కిసాన్ లో పాల్గొస్తులు చేయడానికి వ్యవసాయ భూములు కలిగిన వారిని విద్య వైద్యం సహాయ సహకారాలు అందించాలని తద్వారా వారికి ఏదైనా రాయితీ సంబంధించి రుణాలు మంజూరు చేసే విధంగా ముందుకు తీసుకొస్తున్నామని మాట్లాడారు ఈ ప్రాజెక్టు అనేకమంది కి ఉపాధి కల్పించాలని అనేకమైన కుటుంబాలకి చేయూత ఇవలని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు లో వాలంటీర్లు పాల్గొన్నారు



**నమస్తే హైదరాబాద్):** నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి రాజాబాబు ఐఏఎస్ మర్యాదపూర్వక కలిసి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మూడు దశాబ్దాలపైగా మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు, బాలల హక్కుల పరిరక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ తో సమన్వయంతో సెక్స్ వర్కర్స్ , ట్రాన్స్ జెండర్స్ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కొరకు చేపడుతున్న కార్యక్రమాల్ని కలెక్టర్ కి వివరించడం జరిగింది తప్పకుండా రాబోయే రోజులు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు అందరూ కలిసి పనిచేసిన ఆవశ్యకత ఉంది మీ సేవలు కూడా తప్పకుండా పరిణిలో తీసుకుని అందరు కలిసి పనిచేద్దామని ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ పి రాజాబాబు చెప్పడం జరిగింది...

## నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయభాను చిబ్ ను సన్మానించిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 13( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సమావేశానికి హాజరైన నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్ ని స్టేట్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ నివాసంలో మర్యాదపూర్వకంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా యూత్ కాంగ్రెస్ అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ ప్రథమ స్థానంలో నిలిచి అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ అధ్యక్షులు సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా!

### ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ రాజా బాబు స్పష్టికరణ

**నమస్తే హైదరాబాద్ :** ,ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు,ఇతర ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అన్ని వేళలా తగిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ పి. రాజా బాబు చెప్పారు. ప్రకాశం జిల్లా 39వ కలెక్టరుగా శనివారం ఉదయం ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఎన్.ఎస్.పీ. గెస్ట్ హౌస్ కు వచ్చిన కలెక్టరుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయమైన ' ప్రకాశం భవననం' వద్దకు ఆయనను తోడుకొని రాగా, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల ఆశీర్వచనాల మధ్య జిల్లా కలెక్టరుగా రాజా బాబు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర పెద్దల దిశానిర్దేశం మేరకు జిల్లాలో అన్ని స్థాయిలలో ఉన్న ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయడమే కాకుండా పొలిటికల్ గవర్నెన్స్ పై ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన చెప్పారు. నేటి కంప్యూటర్ కాలంలో పరిష్కారం కాని సమస్య అంటూ ఏదీ ఉండదని, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ నిభందనలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని రాజా బాబు స్పష్టం చేశారు. నగరాలు, పట్టణాలు, పల్లె సీమలు అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టుతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై తాను ప్రత్యేకంగా దృష్టి సారించి ఉమ్మడి కూటమి ప్రభుత్వ పెద్దల సహకారంతో తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.అనంతరం పలువురు జిల్లాస్థాయి అధికారులు,ఉద్యోగులు కలెక్టర్ ను కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన పలు శాఖల ఉద్యోగులు కలెక్టర్ రాజ బాబును కలిసిన అనంతరం ఆయనకు కళాశాల మిత్రుడు, ఆంధ్ర యూనివర్సిటీ నందు సీనియర్ రూమ్ మేట్,స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో ఎన్.ఎస్. ఎస్. కో ఆర్డినేటర్ గా పని చేస్తున్న డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ నూతన కలెక్టర్ పి.రాజా బాబు ను కలెక్టర్ ఛాంబర్ లో గౌరవ పూర్వకంగా కలుసుకొని ప్రత్యేకంగా బొకేను అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరూ కాసేపు ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలో చదివిన కాలం నాటి రోజుల్లో చిర స్మృతులను గుర్తుకు తెచ్చుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన అనంతరం డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ సోదరుడు రాజా బాబు చిన్నతనం నుంచి మంచి వ్యక్తిత్వం, సాధించాలనే పట్టుదల, ప్రజలకు ఏదైనా సేవ చేయాలనే ఆలోచన కలిగిన మంచి మనసున్న వ్యక్తిత్వం కలిగినవారని ఆయన పేర్కొన్నారు. సామాజిక స్పృహ, పేద ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన వ్యక్తిగా రాజాబాబు వెనుక బడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాకు కలెక్టర్ గా రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పలువురు ఉమ్మడి కూటమి నేతలు కూడా జిల్లా కలెక్టర్ రాజాబాబును మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందనలను తెలిపారు.





## డ్రైనేజీ సమస్యతో నారపల్లి నిజాం షుగర్ కాలనీ వాసుల ఆవేదన

- అవుట్‌లెట్ లేని డ్రైనేజీ %-% నిల్వ నీటితో వ్యాధుల ముప్పు
- దుర్వాసన కారణంగా ప్రజలు ఊపిరి తీసుకోవడమే కష్టం
- దోమల పెరుగుదల వల్ల డెంగీ,మలేరియా వంటి వ్యాధుల భయం
-పాములు,క్రిమికీటకాలు విపరీతంగా రావడం
- రాత్రిళ్లు ప్రజలు భయాందోళనలో జీవనం





**హైదరాబాద్, సెప్టెంబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** నారపల్లి పరిసరాల్లో ఉన్న నిజాం షుగర్ కాలనీ కాలనీ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.కాలనీలోని రోడ్ నెంబర్ 1, 2, 3, హరివిల్లు హెూమ్స్, బాబా నగర్ కాలనీలకు డ్రైనేజీ కనెక్షన్లు ఇచ్చినప్పటికీ అవుట్‌లెట్ ఏర్పాటు చేయకుండా డమ్మీ పైపులు వేశారు.ఈ పైపుల ద్వారా వచ్చే మొత్తం మురుగు నీరు రెండు ఎకరాల ఓపెన్ ప్లాట్‌లో నిల్వవుతోంది. నిల్వ నీటి కారణంగా మురికి వాసనతో ప్రజలు ఊపిరి తీసుకోవడమే కష్టమైపోతోంది.దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వ్యాధుల బారిన పడుతున్నారు. అంతేకాదు పాములు,అనేక రకాల క్రిమికీటకాలు రాకపోకలు చేస్తుండటంతో ప్రజలు రాత్రిళ్లు భయాందోళనలకు గురవుతున్నారు.అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేశాం. స్థానిక కౌన్సిలర్, మున్సిపాలిటీకి తెలియజేశాం. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డ్రైనేజీ సమస్య వల్ల మాకు జీవనమే కష్టమైపోతోంది" అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారు డిమాండ్ చేస్తూ తక్షణమే ఓపెన్ ప్లాట్‌లో నిల్వ నీటికి శాశ్వత పరిష్కారం చూపించి, సరైన అవుట్‌లెట్ ఏర్పాటు చేయాలి. లేకపోతే ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. ప్రజల ప్రాథమిక సౌకర్యాల పట్ల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి" అని విన్నవిస్తున్నారు.అనేకసార్లు స్థానిక కౌన్సిలర్, పోచారం మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేశాం. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇక మేము మౌనంగా ఉండం. సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం" అని వాసులు స్పష్టం చేశారు. కాలనీ వాసులు పై అధికారులను వేడుకుంటూ 'వెంటనే డ్రైనేజీకి సరైన అవుట్‌లెట్ ఏర్పాటు చేసి నిల్వ నీరు తొలగించాలి. మా ఆరోగ్యం, జీవనమే ప్రశ్నార్థకం అవుతోంది" అని విజ్ఞప్తి చేశారు.

## ఫ్రీ మెగా మెడికల్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

### -అనారోగ్య కారణం ముందుగానే తెలిస్తే, చికిత్స కు సులువు : కార్పొరేటర్ బన్నాల








**ఉప్పల్, సెప్టెంబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీ మెగా మెడికల్ క్యాంప్ ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ క్యాంపు కి మంచి స్పందన వచ్చిందని , వందలాది ప్రజలు ఈ క్యాంపు ని సద్వినియోగపరచుకుంటున్నారని, ఇంత మంచి స్పందన వస్తుందని అనుకోలేదని అన్నారు. ఈ క్యాంపులో కేర్ హాస్పిటల్ , స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ , క్లొవ్ డెంటల్ హాస్పిటల్, ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్ సంయుక్త నేతృత్వంలో ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత మెడికల్ క్యాంపులు పేద ప్రజలు నివసించే చిల్కానగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం నిజంగా చాలా అభినందనీయమని చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ విజయ రమేష్, ట్రస్టీ పుష్పా రెడ్డి, మేనేజర్ రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇటువంటి మెగా క్యాంపులు చిల్కానగర్ డివిజన్లో రెండు నెలలకు ఒకసారి వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని వారిని విజ్ఞప్తి చేయడం జరిగింది.

చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పరీక్షలు నిర్వహించిన ప్రజలకి దీర్ఘకాలిక, పెద్ద సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా వారి ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్లు కూడా చేస్తామని, కార్పొరేటర్ చెప్పిన విధంగా మూడు నెలలకు ఒకసారి చిల్కానగర్ ప్రాంతంలో మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేస్తానని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, గవర్నమెంట్ స్కూల్ ప్రిమిసెస్ ని మెడికల్ క్యాంపు కి ఉపయోగించుకునే విధంగా ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పాస్టర్ అసోసియేషన్ పెద్దలు గోనె ఫిలిప్, సీనియర్ నాయకులు ఏదుళ్ల కొండల్ రెడ్డి ,చేర్యాల శ్రీనివాస్, బలరాం, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,అబ్బు బాయ్, శ్యామ్, చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎస్.సీ.కమిషన్ చైర్మెన్ మేము సైతం టీం లీడర్ కి ప్రశంశలు

మాజీ ఎస్.సీ.కమిషన్ చైర్మెన్ మేము సైతం టీం లీడర్ కి ప్రశంశలు మాజీ ఎస్.సీ. కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కైకలూరు వెళుతూ ముదినేపల్లి మండలం పెయ్యేరు లోని వై.ఎస్.అర్ కాలని లో నివాసముంటున్న మేము సైతం మీకోసం మేముఉన్నాం టీం లీడర్ మొవ్వా ఫణింద్ర పేద ప్రజలకు చేస్తున్న సేవ,దాన,సహాయాన్ని ఒక్కడిగా ప్రారంభించి అందరిని కలుపుకొంటూ,అందరితో కలసి టీం ద్వారా పేద ప్రజల ఆకలిని తీరుస్తూ సహాయం అందిస్తున్నదుకు మొవ్వ ఫణింద్ర ని అభినందించారు. మొవ్వ ఫణింద్ర గృహానికి విచ్చేసిన మాజీ ఎస్.సీ.కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ని దుస్సాలువాతో మొవ్వ ఫణింద్ర,అతని టీం సభ్యులు సత్కరించారు అనంతరం మీడియా ద్వారా మాట్లాడుతూ ఎన్నో కష్టాలు, ఒడి దుడుకులును,యేదుర్కొని సమాజంలో తన కుటుంబం ఆకలితో పడిన కష్టాన్ని పడకూడదనే మంచి ఆలోచనతో మొదలు పెట్టిన





మొవ్వ ఫణింద్ర ఆశయాలకు అనుగుణంగా తోటి మిత్రులు అందరూ కలసి తమవంతుగా పేదవారికి ఆకలి తీర్చాలన్న సంకల్పంతో ప్రారంభించి,మంచి గుర్తిపు తీసుకు వచ్చినందుకు ఉన్నతాధికారులు,లాయర్లు,రాజకీయ నాయకులు,కూడా పేదవారి ఆకలి తీర్చటానికి ముందుకు వచ్చి, కొన్ని కుటుంబాలని దత్తతతీసుకొని నిత్యావసర సరుకులు అందిస్తూన్న ఆందరికి ధన్యవాదాలు తెలియచేశారు మొవ్వ ఫణింద్ర చేస్తున్న సేవలకు అభినందిస్తూ ఎల్లప్పుడు తన కి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మేము సైతం మీకోసం మేము ఉన్నాం టీం సభ్యులు పాల్గొన్నారు

# ప్రకాశం జిల్లా గా హర్షవర్ధన్ రాజు...



**నమస్తే హైదరాబాద్ :** ఎస్పీగా హర్షవర్ధన్ రాజు శనివారం నియమితులయ్యారు... ఇప్పటికే ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా బదిలీ కాగా ఆమె స్థానంలో రాజాబాబు నియమితులై నేడే భాధ్యతలు స్వీకరించారు.అలాగే ప్రకాశం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న %రూ.=% దామోదర్ను విజయనగరంకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో తిరుపతి %వ్రూ%గా పనిచేస్తున్న హర్షవర్ధన్ రాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది....

## చక్కా వెంకట కేశవరావు,రవ్వా శ్రీనివాసులు కు శ్రీ సాయిప్రజాసేవారత్న జాతీయ పురస్కారం




**నమస్తే హైదరాబాద్ :** ,పట్టణానికి చెందిన ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు లకు శనివారం చిలకలూరిపేటలోని మెడికల్ హాల్ లో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల సమక్షంలో వారి చేతుల మీదుగా శ్రీసాయి ప్రజాసేవారత్న జాతీయ ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు కేశవ,శ్రీను మాట్లాడుతూ శ్రీ సాయి ప్రజాసేవారత్న అవార్డుకు మేము చేస్తున్న వివిధ రకాల భక్తి,సేవా కార్యక్రమాలను గుర్తించి మమ్మల్ని ఎంపిక చేసిన పూసపాటి బాలాజీ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం నిరుపేదలకు,మతిస్థిమితం లేనివారికి, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ, నిత్యావసర సరుకుల పంపిణీ, వివిధ రకాల సేవలను గుర్తించి వచ్చింది అని తెలిపారు. ఈ సందర్భంగా వారి మిత్రులు బంధువులు కేశవకు, శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు.

## అద్దంకిని జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తా!



**నమస్తే హైదరాబాద్ :** అద్దంకి నియోజకవర్గాన్ని వచ్చే 2029 ఎన్నికల్లో గెలిచి వైయస్ జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తానని నూతన వైసిపి ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ శనివారం క్రైమ్ కౌంటర్ ప్రతినిధితో తెలియజేశారు. ఈనెల 21 తర్వాత అద్దంకిలో అడుగు పెడతానని ఆయన చెప్పారు. అతి తక్కువ సమయంలో తనపై నమ్మకం వచ్చి ఇంచార్జ్ పదవిని అప్పగించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డాక్టర్ అశోక్ కుమార్ తెలియజేశారు. నియోజకవర్గంలో నాయకులతో పాటు కిందిస్థాయి కార్యకర్తలను కూడా కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. పార్టీలో ఒక నాయకుడు లా కాక కార్యకర్తల పనిచేసి అద్దంకిలో గెలిచి చూపిస్తానని డాక్టర్ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తారనే నమ్మకం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు. అద్దంకిలో గెలిచి కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పారు. జగన్ 2.0 లో పనిచేయటం సంతోషంగా ఉందని డాక్టర్ అశోక్ కుమార్ తెలియజేశారు.

## కైకవోలు లో సచివాలయ శిలాఫలకం ధ్వంసం

**నమస్తే హైదరాబాద్ :** అనపర్తి నియోజకవర్గంలో రోజూ ఎక్కడో ఒక చోట కూటమి నాయకుల అరాచకం కొనసాగుతుందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి ఆరోపించారు. నిన్న రాత్రి పెదపూడి మండలం కైకవోలు గ్రామంలో గ్రామ సచివాలయ శంఖుస్థాపన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం అరాచకానికి నిదర్శనం.అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డితెలిపారు. సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్సీపీ నేతలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజల్ని మోసం చేస్తూ "మంచి ప్రభుత్వం" అని చెప్పుకునే కూటమి నాయకులు... వాస్తవానికి మాత్రం రౌడీయిజం, దౌర్జన్యాలు, భయానక వాతావరణం సృష్టిస్తున్నారు అని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు.



# పైన సొసైటీలో ఎటువంటి దుర్వినియోగం జరగలేదు.

**నమస్తే హైదరాబాద్ :** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పైన గ్రామంలో 2024 - 25 సంవత్సరంలో వ్యవసాయ అధికారుల ద్వారా అమ్మిన ఎరువులు అంతా రైతులకు ఫింగర్ ప్రింట్ ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు, నిన్న మీడియా సమావేశం నిర్వహించి మాజీ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పైన సొసైటీలో అవినీతి జరిగిందని, ఎరువులు దుర్వినియోగం చేశారని ఆరోపణలు చేశారుపైన గ్రామంలో వ్యవసాయ పరపతి సంఘంలో 13 లక్షల 30 వేల రూపాయల విలువైన యూరియా పక్కదారి పట్టిందని, మాజీ ఎమ్మెల్యే విమర్శించగా, దానికి స్పందించిన పైన సొసైటీ చైర్మన్ తిబిరి శెట్టి ఆదినారాయణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆరోపణ చేసినట్లు ఎరువులు రైతులకు సరఫరా చేయడంలో ఏ విధమైన దుర్వినియోగం జరగలేదని, కానీ ఆ అమ్మకాలు మొత్తము సంఘానికి జమ వచ్చిందా లేదు అన్నది పరిశీలన చేసి, ప్రస్తుత ఆడిటర్ ని వివరణ కోరడం జరిగిందని, దీనిపై విచారణ జరిపించి ఇది ఏ కాలంలో జరిగింది అనేది ఆడిట్ జరిగిన తర్వాత తప్పు జరిగితే వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని,రెండు రోజుల్లో దీనిపై తెలియజేయడం జరుగుతుందన్నారు, ఈ విషయం పై ఆడిటర్ కి తెలియజేసి సదరు విషయం పై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్న పైన సొసైటీ



చైర్మన్ తిబిరిశెట్టి ఆదినారాయణ.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరభద్రం, మాజీ ఎంపిటిసి రాయుడు శ్రీను, టిడిపిపార్టీ ప్రెసిడెంట్ దంగేటి రమణ, పంపన వీర అబ్బాయి, ఆచంట రాము, ఆచంట శివ, గంటేం సత్తిబాబు, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు,

# అపదలో ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ - ఎమ్మెల్యే ఇంటూరి



**నమస్తే హైదరాబాద్ :** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులను భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.టిడిపి కార్యాలయంలోఆయన స్వయంగా 53 మంది లబ్ధిదారులకు రూ 31 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు చికిత్స చేయించుకునే పేదలకు సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం శ్రీ నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి సహాయం పేదలకు అందలేదని విమర్శించారు.

లబ్ధిదారులు మాట్లాడుతూ తమ వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, పూరిమెట్ల గురునాథం, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, తల్లపనేని రవీంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

# దాతృత్వంతో చాట్రాశి రాజేష్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ





**నమస్తే హైదరాబాద్ :** బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని వుడ్నగర్లో ఉన్న బీసీ బాలికల హాస్టల్లో చాట్రాశి రాజేష్ దాతృత్వం చూపించారు. హాస్టల్లో నివసిస్తున్న విద్యార్థినిలకు నోటుబుక్స్, పెన్లు, పెన్సిళ్లు వంటి స్టేషనరీ సామగ్రిని ఆయన స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చాట్రాశి రాజేష్ మాట్లాడుతూ, "విద్యార్థులకు చదువు ఎంతో ముఖ్యమైనదని, విద్య ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధించవచ్చని" విద్యార్థినులకు సూచించారు. కేవలం ఉన్నత విద్య ద్వారా మాత్రమే మంచి స్థానాలను చేరుకోవచ్చని వివరించారు.

ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, చాట్రాశి రాజేష్ తండ్రి వెంకట సుబ్బారావు, రాజేష్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.అంతేకాక, అదే రోజు చాట్రాశి రాజేష్ సంపత్నగర్లో ఓ నిరుపేద కుటుంబాన్ని సందర్శించారు. ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు, బియ్యం మరియు కొంత నగదు సహాయంగా అందించారు. వారి పరిస్థితిని అడిగి తెలుసుకొని, భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ పరిస్థితులు గురించి కొన్ని ముఖ్య సూచనలు కూడా చేశారు.ఈ దాతృత్వ కార్యక్రమానికి స్పందించిన ఆ నిరుపేద కుటుంబ సభ్యులు, చాట్రాశి ఫౌండేషన్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ పూర్ణ చంద్ర రావు పత్నీ వియోగం



**నమస్తే హైదరాబాద్ :** ,పట్టణంలో ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ పూర్ణ చంద్ర రావు భార్య లలిత శనివారం ఉదయం ఆరు గంటలకు అనారోగ్యం తో మరణించారు. ఆమె ఆశయం మేరకు కుటుంబ సభ్యులు లలిత రెండు నేత్రాలను దానం చేసారు. నెల్లూరు ఎల్.వి ప్రసాద్ కంటి వైద్యశాల కార్నియా సేకరణ నిపుణులు సునీల్ నేత్ర సేకరణ చేశారు. ఈ సందర్భంగా సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ నేత్రదానం తో నలుగురు అంధులకు చూపును ఇవ్వవచ్చు. నేత్రదాత లలిత తమ నేత్రదానంతో నలుగురు అంధుల కళ్లలో చిరంజీవి గా ఉంటారు.డాక్టర్ పూర్ణ చంద్ర ఇలాంటి కష్ట సమయంలో కూడా సామాజిక బాధ్యత తో నేత్రదానం చేయించడం అభినందించ తగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, బ్రాహ్మణ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## అరకొరగా మాలకొండ ప్రసాదాలు

వలేటివారిపాలెం, ఆలయ అధికారులు, సిబ్బంది ముందుచూపు లేకపోవడం వలన స్వామివారి ప్రసాదాలు తరుచూ మధ్యాహ్నంకే అయిపోవడం వలన భక్తులు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని మాలకొండలో కొలువు తీరిఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో భక్తులకు ప్రసాదాలు అయిపోయాన్ని శనివారం మధ్యాహ్నం బోర్డును ఉంచారు. భక్తులు రద్దీగా ఉన్న సమయంలో లడ్డులు తక్కువ తయారు చేయడం, తక్కువ ఉన్న సమయంలో లడ్డులను ఎక్కువ తయారు చేయడం సిబ్బందికి పరిపాటిగా మారిందని పలువురు పేర్కొన్నారు. ఆలయ అధికారులు ,సిబ్బందికి ముందస్తుప్రణాళికలను రూపొందించుకోపోవడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తరుచు ఇలా జరగడంపై భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు, సిబ్బంది స్పందించి భక్తులకు లడ్డు ప్రసాదాలను అందేవిధముగా చూడాలని భక్తుల కోరుతున్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని వలేటివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ (వడ్డెపాలెం)లో శనివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా శనివారం జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.

ముందుగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన స్వామివార్ల కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటమే కాకుండా, ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, ఆంజనేయులు కాకుమాని హర్ష, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, శివ, సురేష్, మాధవరావు మధు సుబ్బారావు, కందుల వెంకటేశ్వర్లు, బండారు కొండయ్య, చల్లా లక్ష్మయ్య, కందుల రవీంద్ర, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఇర్ల మాల్యాద్రి ప్రసాదు రాంబాబు వెంకటరావు ఇతర ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు పొందిన రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. లక్ష్మీకాంతం దంపతులుకి సన్మానం




**నమస్తే హైదరాబాద్ :** లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు పొందిన రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. లక్ష్మీకాంతం దంపతులుకి సన్మానం కి సిద్దమైన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ యూ.కే.లోని యూనివర్సిటీ ఆఫ్ అక్స్ ఫర్డ్ లో నిర్వహించిన 14వ వరల్డ్ లీడర్స్ గా గుర్తించిన తెలుగు జాతి ముద్దు బిడ్డ రిటైర్డ్ ఐ.ఏ.ఎస్.బి.లక్ష్మి కాంతం అవార్డుకు ఏంపికై యూ.కే.లో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఏంపెయిర్ ఈవెంట్స్ లిమిటెడ్ అద్వర్యములో అవార్డును అందుకొన్నందుకు ఆంధ్రుల ఆడపడచు ఆమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, ఆమె తండ్రి డాక్టర్ మనోజ్ లు మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియచేస్తూ, తాము దత్తత తీసుకొన్న ముదినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 16-09-2025వ తేదీన మధ్యాహ్నం,,,03 గంటలకు రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. లక్ష్మీకాంతం దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని,మా ఆహ్వానానికి అంగీకరించి తొలిసారి ముదినేపల్లి వస్తున్నారని, సమావేశం సభలో అమరావతి కి జీవం పోద్దాం, చేయి,చేయి, కలిపి అమరావతికి ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ ఖాతా క్యూ.అర్. కోడ్ ద్వారా విరాళాలు సేకరిస్తామని, అవగాహన కార్యక్రమం జరుగుతుంది తెలియచేసారు

# పహల్గామ్ దాడి, సింధూర్ ఆపరేషన్ నేపథ్యంలో సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరగాల్సిన మ్యాచ్‌ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి శివసేన పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు ఘాటు లేఖ ....

ఆసియా కప్ లో భాగంగా భారత్ (%×అఒఋ%), పాకిస్థాన్ (%ఋఒఆర్ఋఅ%) దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వడంపై శివసేన(%ఖ%) శివసేన పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడాలన్న నిర్ణయం దేశ ప్రజలకు బాధ కలిగించే అంశమని, ఇది అమానుష చర్య అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక లేఖ రాశారు.

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల రక్తం ఇంకా ఆరనేలేదు. వారి కుటుంబాల కన్నీళు ఇంకిపోనేలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మానవత్వం లేని చర్య' అని శివసేన పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు తన లేఖలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మన సైనికుల పరాక్రమాన్ని అవమానించడమే కాకుండా, కశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన శ్యామప్రసాద్ ముఖర్జీతో సహా ప్రతి అమరవీరుడిని అగౌరవపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు.

ప్రధాన మంత్రి, హోంమంత్రిత్వ శాఖ అనుమతి లేకుండా క్రీడా మంత్రిత్వ శాఖ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోలేదని శివసేన పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు తన లేఖలో పేర్కొన్నారు. దేశభక్తి కలిగిన పౌరుల మనోభావాలనే తాను ఈ లేఖలో వ్యక్తపరుస్తున్నానని తెలిపారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతున్నాయని, ఒకవేళ భారతదేశంలో జరిగి ఉంటే బాలాసాహెబ్ ఠాక్రే శివసేన వాటిని అడ్డుకుని ఉండేదని అన్నారు. కేంద్రం హిందుత్వం, దేశభక్తి కంటే పాకిస్థాన్‌తో క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తూ దేశ ప్రజల మనోభావాలను కాలరాస్తున్నదని మండిపడ్డారు.

కేంద్రం నిర్ణయాన్ని శివసేన (యూ) తీవ్రంగా ఖండిస్తోందని శివసేన పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌ల వెనుక భారీ ఎత్తున బెట్టింగ్, ఆన్‌లైన్ జూదం జరుగుతోందని, ఇందులో చాలామంది బీజేపీ సభ్యుల ప్రమేయం కూడా ఉందని శివసేన పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు ఆరోపించారు. 'గుజరాత్‌కు చెందిన ప్రముఖ వ్యక్తి జై షా ప్రస్తుతం క్రికెట్ వ్యవహారాలను నడిపిస్తున్నారు. దీని వెనుక బీజేపీకి ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయా..?' అని ఆయన క్వశ్చన్ చేశారు. 'ఒకప్పుడు రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు అని మీరే అన్నారు. మరి ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా..?' అని ప్రశ్నించారు.

'పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థే. ఆ దాడి 26 మంది మహిళల నుదుటి సిందూరాన్ని



చెరిపేసింది. ఆ తల్లులు, సోదరీమణుల ఆవేదనను మీరు పరిగణనలోకి తీసుకున్నారా..?' అని శివసేన పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు తన లేఖలో ప్రధానికి ప్రశ్న వేశారు.

# 75 తాళ్లూరు హై స్కూల్ హెచ్‌ఎం ను సన్మానించిన కిరణ్ జ్యోతి ఫౌండేషన్



**నమస్తే హైదరాబాద్ :** బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం దైవాలరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిరణ్ జ్యోతి రీసెర్చ్ ఫౌండేషన్ వారిచే ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ కు ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులుగా,వ్యాస కర్తగా,కవిగా చెస్తున్న విశేష కృషికి గుర్తింపుగా శ్రీనివాస రెడ్డిని సన్మానించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అబ్దుల్ కలాంతో కలిసి పని చేసిన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.మురళి వరప్రసాద్,ఎన్నారై,ప్రముఖ పారిశ్రామిక వేత్త,తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం లు హాజరు కావడం విశేషం.ఇంకా ఈ కార్యక్రమంలో కిరణ్ జ్యోతి ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ ప్రొఫెసర్ కె.రాజశేఖర్, డివైఈవో గంగాధర్ రావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాధిక్, ప్రకాశం జిల్లా రచయితల సంఘ అధ్యక్షులు పీవీ. శ్రీనివాసులు,స్థానిక హెచ్‌ఎం ఏడుకొండలు,ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీనివాస రెడ్డిని ఆంధ్రప్రదేశ్ హెచ్.ఎంల సంఘ గుంటూరు,పల్నాడు జిల్లా అధ్యక్షులు తిరుమలేష్, గోవింద రాజులు,పాఠశాల ఎస్.ఎంసి చైర్మన్ జీవి. హనుమంత రావు,ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, పల్నాడు జిల్లా ఫ్యాప్టో కో చైర్మన్ టి.చంద్రయ్య,గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు ఇతర ప్రముఖులు అభినందించారు.

# వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**నమస్తే హైదరాబాద్ :** ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారు అన్నారు. శనివారం ఉదయం 12:10 గంటల ప్రాంతంలో వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గారు ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆస్పత్రిలో ఉన్న రోగులను అడిగి ఆరా తీశారు. డైలీ అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రిజిస్టర్లో డాక్టర్లు అటెండెన్స్ ఉన్నాయి కానీ విధుల్లో లేకపోవడాన్ని గుర్తించారు. సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకుని అటెండెన్స్ లో సంతకాలు పెట్టి విధుల్లో లేకుండా వెళ్లిన వైద్యుల వివరాలు అడిగి తెలుసుకుని చర్యల నిమిత్తం ఉన్నతాధికారులను ఆదేశించారు. మందులు నిల్వచేసే ఫార్మసీని సందర్శించి మెడిసిన్ వివరాలు తెలుసుకున్నారు. కాన్పుల వార్డు, జనరల్ వార్డుల్లో రోగులను పలకరించి వైద్యం అందే తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సిబ్బంది పనితీరును మార్చుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. కొందరు వైద్యుల నిర్లక్ష్యం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదలే అధికంగా వైద్యం కోసం వస్తారని అటువంటి వారికి అన్ని వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో వైద్యం అందించాల్సిన కనీస బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ప్రతిరోజు 300 పైగా రోగులు వస్తున్నారని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో




ఉన్న వైద్యుల కొరత, ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు, జనరేటర్ తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న గల్లా శివ నాగరాజు



**నమస్తే హైదరాబాద్ ::** పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులు గల్లా శివ నాగరాజు రక్తదాన శిబిరంలో పాల్గొని దాతలకు తన రక్తం అందజేసి మానవత్వం చాటుకున్నారు పెదకూరపాడు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఆపద సమయంలో ఎదుటివారికి రక్తం అవసరమవుతుందని ప్రతి ఒక్కరూ రక్తదానం ఇవ్వటానికి సామాజిక స్పృహతో ముందుకు రావాలని మనవిచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని తెలుసుకోవాలని అన్నారు బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్ కూడా అధికారులు చేత నాగరాజు పొందారు గౌరవ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారి సూచనలతో చేపట్టిన ఈ కార్యక్రమానికి నాగరాజు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య తాసిల్దార్ ధనలక్ష్మి, ఎంపీడీవో సోమయాజులు, డిప్యూటీ తాసిల్దార్ శ్యామల, ఇఓ ఆర్ఆర్డి శరత్ కుమార్, ఇంకా వివిధ శాఖల అధికారులు రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు




# నిరుపేద రజక కుటుంబానికి అండగా ఆదిత్య ఆర్థిక సహాయం



**నమస్తే హైదరాబాద్ :** నిరుపేద రజక కుటుంబానికి అండగా ఆదిత్య ఆర్థిక సహాయం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి తనయుడు ఆదిత్య చౌదరి పెదపాలపర్రు గ్రామంలో నిరుపేద రజక కుటుంబానికి చెందిన వికలాగుడైన జుజ్జువరపు సుబ్రహ్మణ్యం తల్లి అరుణ కుమారి ఈ నెల 2వ తారీకు మరణించిన సందర్భంగా పెద్దఖర్మ చేసుకొనేందుకు ముదినేపల్లి మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,వారితనయుడు ఆదిత్య చౌదరి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు,గ్రామ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్ 50 కిలోల బియ్యం బస్తాలు పెద్ద ఖర్మ నిమిత్తం అందచేశారు.గంటా రాకేష్ కుమార్ మాట్లాడుతూ వికలాంగుడైన సుబ్రహ్మణ్యం కి గత కొన్ని సంవత్సరాలుక్రిందట తండ్రి మరణించాడని,తల్లి తనని కంటికి రెప్పలా చూసుకుంటోందని అనారోగ్యం తో అకాల మరణానికి చింతిస్తున్నామని సానుభూతి ని తెలియచేస్తూ బాదని వ్యక్తపరిచారు. సుబ్రహ్మణ్యం,అతని బంధువులు పెద్దఖర్మ కి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో సొసైటీ బ్యాంకు డైరెక్టర్ పల్లపోతు ప్రసాద్,గన్నమనేని శివ,కోడూరు వీరయ్య,వార్డ్ మెంబర్ కోడూరు శ్రీనివాసరావు,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# స్పందించిన పొదిలి ఎస్సై...

## పలులాడ్జిలలో ఆకస్మిక తనిఖిలు... దొరికిన పలు ప్రేమ జంటలు...

## ఎస్సై ఆధ్వర్యంలో కౌన్సిలింగ్....

## లాడ్జిలలో వ్యభిచారం" అన్నపోస్ట్ కు స్పందించిన ఎస్సై....




**నమస్తే హైదరాబాద్ :** పొదిలి పట్టణంలోని కొన్ని లాడ్జిలు వ్యభిచార కేంద్రాలుగా మారయన్న సోషల్ మీడియా కధనం పై పొదిలి ఎస్సై వి.వేమన స్పందించారు.పోస్ట్ పడిన గంట వ్యవధిలో ఎస్సై తన సిబ్బంది తో పలు లాడ్జిలలో తనిఖి చేపట్టారు.తనిఖిలలో ప్రేమజంటలు,కొన్ని బందుత్వ సంబదాలు ఉన్నవారు ఉన్నరని వారిని స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ప్రక్క వ్యభిచారం నిర్వహించే వారు ఎవ్వరు దొరకలేదని ఇక పై లాడ్జిలలో ప్రతిరొజు తనిఖిలు నిర్వహిస్తామని తెలిపారు.చట్టవ్యతిరేకంగా ఎటువంటి కార్యాకలపాలకు పాల్పడిన ఒప్పుకొనేదిలేదని హెచ్చరించారు.లాడ్జి నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు వారికి తగిన సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.లాడ్జిలకు వచ్చినప్పుడు వారివారి ఆధార్ కార్డులు తప్పనిసరిగా తీసుకొవాలని అనుమానస్పదంగా ఉంటే సమాచారం ఇవ్వాలని ఆయన కొరారు.

ఏది ఏమైన లాడ్జిల తనిఖిల వల్ల వ్యభిచార నిర్వహకులను కొంతమేరేయైన నియంత

# బాపట్ల కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరణ



**నమస్తే హైదరాబాద్ :** జిల్లా కలెక్టర్ గా వినోద్ కుమార్ శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. వేద పండితుల మంత్రాల నడుమ ఆయన వారి ఆశీర్వాదాలు తీసుకొని బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండి పాలనాపరంగా మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని కలెక్టర్ వినోద్ కుమార్ తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు.

# నూతన కలెక్టర్ ను మర్యాదగా కలిసిన తాసిల్దార్ చిరంజీవి..

**నమస్తే హైదరాబాద్ ::** నూతన కలెక్టర్గా రాజబాబు బాధ్యతల స్వీకరించిన అనంతరం, మార్కాపురం తాసిల్దార్ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు...



# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్.



**నమస్తే హైదరాబాద్ :** జిల్లా కలెక్టర్ గా కృతికా శుక్లా శనివారం కలెక్టరేట్ లో బాధ్యతలు స్వీకరించారు.... కుటుంబ సభ్యులతో కలెక్టరేట్ కు చేరుకున్న నూతన కలెక్టర్ కృతికా శుక్లా కు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు... ఈ సంధర్భంగా పలు శాఖల అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ కు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు.

# బదిలీపై వెళ్లిన పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రమేష్, చైతన్య



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించిన డాక్టర్ రమేష్ నాయక్, చైతన్య బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా వారికి పెదకూరపాడు హాస్పిటల్ లో వైద్యులు విద్య, సుజాత, సిబ్బంది తదితరులు శనివారం చిరు సత్కారం చేశారు ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రధాన వైద్యులు విద్య మాట్లాడుతూ వృత్తిలో అంకితభావంతో పనిచేసిన వారు ఉన్నత స్థాయికి వెళ్తారని తెలిపారు వైద్యులు రమేష్ చైతన్య హాస్పిటల్ కి చేసిన సేవలు మరవలేని అన్నారు ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 15 నుంచి గాలికుంటు టీకాలు: డాక్టర్ రాంబాబు



**నమస్తే హైదరాబాద్ :** మండలంలో ఆయా గ్రామాలలో ఈనెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాంబాబు శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. నిర్దేశించిన తేదీలలో రైతులు ఆయా గ్రామాలలో తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని అన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే పాలు తగ్గు ముఖం పట్టడం, సొంగ కారటం, పాదాల మధ్య పుళ్ళు వంటి లక్షణాలు ఉంటాయని డాక్టర్ రాంబాబు తెలియచేశారు. పాల దిగుబడి తగ్గుట ద్వారా రైతులు పూర్తిగా నష్టపోతారని ఆయన పేర్కొన్నారు.ముందస్తు నివారణకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని రాంబాబు కోరారు. పూర్తి వివరాల కొరకు గ్రామ సచివాలయాలలో తమ సిబ్బందిని సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై పోరాటం మాట తప్పని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గంలో గత సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో నేను గెలిస్తే ఖచ్చితంగా రోడ్లు వేయిస్తానని భాష్యం ప్రవీణ్ మాటిచ్చారు అందులో భాగంగా ప్రజల కోసం మాట తప్పని నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాటంతో రోడ్లు శాంక్షన్ చేయించారు

ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న గుంటల రోడ్డు సమస్యకు ముగింపు రామాంజనేయపురం, వెంకటాయపాలెం ప్రజలకు ఊరటనిస్తుందన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రెండు దశాబ్దాలుగా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న రామాంజనేయపురం,వెంకటాయపాలెం గ్రామాలకు బిటి రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయడంతో అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మరోసారి నిరూపితమైందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.

నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలోని రామాంజనేయపురం, వెంకటాయపాలెం గ్రామాలకు రెండు దశాబ్దాలుగా రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడడం ప్రత్యక్షంగా చూశామన్నారు.

ఎన్నో ఏళ్ళ నుండి గుంటల రోడ్డు కారణంగా ప్రజలు పడిన కష్టాలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం మోక్షం కలిగించిందని తెలిపారు.

బెల్లంకొండ నుండి రామాంజనేయపురం మీదుగా వెంకటాయపాలెం వరకు 9 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణానికి 4 కోట్ల 50 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజిఎస్ నిధులు కేటాయించబడినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

గత 20 సంవత్సరాలుగా ఆ రోడ్డుపై ఒక్క చిన్న మరమ్మత్తు కూడా జరగలేదని, మునుపటి ప్రభుత్వాలు కనీసం తట్ట మట్టి కూడా వేయలేదని విమర్శించారు.

ఎన్నికల సమయంలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసి కలిగిన బాధే ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించే దిశగా కృషి చేయడానికి కారణమన్నారు.

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఈ రహదారి నిర్మాణంపై నిరంతరం కృషి చేస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందించి నిధులు మంజూరు చేసింది అని తెలిపారు.

ఈ రోడ్డుతో బెల్లంకొండ, రామాంజనేయపురం, వెంకటాయపాలెం ప్రజలకు మంచి రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు.

పెదకూరపాడు నియోజకవర్గంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి,అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .

# ఏం.పీ.పీ.రామిశెట్టి అధ్యక్షతన పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ (పీ.ఏ.ఐ.) శిక్షణ కార్యక్రమం





**నమస్తే హైదరాబాద్ :** ఈ ఉదయం ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ (పీ.ఏ.ఐ.) శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పాల్గొనిమాట్లాడుతూ..పంచాయతీలు ఆర్థిక అభివృద్ధి వైపు అడుగులు వేయాలని పీ.ఏ.ఐ. శిక్షణా కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధిని పర్యవేక్షించడానికి, మెరుగుపరచడానికి అవసరమైన సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలు గ్రామ పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు కార్యదర్శులు, ఇతర మండల సిబ్బందికి శిక్షణ ఇచ్చి, స్థానిక స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించడానికి సహాయపడతాయి అని అన్నారు..సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో పంచాయతీల పాత్రను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యం అని పంచాయతీల పరిపాలన, వనరుల వినియోగం, సేవల అందజేత, సామాజిక-ఆర్థిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు అంచనా వేయనున్నట్లు తెలిపారు. పంచాయతీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని తెలిపారు.ఈ సూచిక గ్రామీణ భారతదేశ అవసరాలకు అనుగుణంగా ఉంటుంది, వాటిని అట్టడుగు స్థాయిలో సందర్భోచితంగా అర్థవంతంగా చేస్తుందని అంచనా వేయడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది మరియు పంచాయతీల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తుంది . అంతేకాకుండా, పీ.ఏ.ఐ ద్వారా సేకరించిన డేటా ఆధారాల ఆధారిత ప్రణాళికకు పునాదిగా పనిచేస్తుంది , పంచాయతీలు అభివృద్ధి అంతరాలను గుర్తించడానికి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించడానికి మరియు వనరులను మరింత సమర్థవంతంగా కేటాయించడానికి వీలు కల్పిస్తుంది,తద్వారా స్థానిక స్థాయిలో మరింత వ్యూహాత్మక మరియు ప్రభావవంతమైన పాలనను నడిపిస్తుంది. ముఖ్యంగా, ఇది రాష్ట్ర ప్రభుత్వాల నుండి పార్లమెంటు సభ్యుల వరకు అన్ని స్థాయిలలోని విధాన రూపకర్తలు క్షేత్ర స్థాయి పురోగతిని అంచనా వేయడానికి మరియు తదనుగుణంగా వ్యూహాలను మెరుగుపరచడానికి వీలు కల్పిస్తుంది.అన్నారు ఈ కార్యక్రమం లో... ఏం.పీ.డీ.ఓ. వై. రామకృష్ణ, వైస్ ఎంపీపీ రాచురి రాద, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,డిప్యూటీ ఏం.పి.డీ.ఓ.. అశోక్, ఏ.ఓ.. రమణరావు,మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్ లో 95 కేసులు పరిష్కారం



**నమస్తే హైదరాబాద్ :** జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7, అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 81, మొత్తం 95 సివిల్ క్రిమినల్ కేసులు కక్షిదారులు పరిష్కారం చేసుకున్నారనికందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలేటి శ్రీధర్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యం శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు లు పాల్గొన్ని మాట్లాడుతూ లోకాదలత్ లో కేసులు రాజీ చేసుకోవడానికి కక్షిదారులకు ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. ఈ లోకదాలత్ వలన కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీధర్ నాయుడు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బెజవాడ కృష్ణయ్య చౌదరి, న్యాయవాదులు వై.సాంబశివరావు, సిహెచ్.హరికృష్ణ, షేక్.మస్తాన్ వలి, మామిళ్ళపల్లి మల్లికార్జున, కె.వి.లక్ష్మీనారాయణ షేక్.శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించండి

**- డియర్ ఛానల్ వద్ద ఆక్రమించిన మూడు ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించండి**

**- దగదర్తి - బుచ్చి రోడ్డుకు అవసరమైన స్థలాన్ని రోడ్డుకు కేటాయించండి**

**- కమిషన్ లేనిదే మాలేపాటి సోదరులు పనిచేయరు**

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి**



. కంచర్ల మల్లికార్జున రావు,దగదర్తి మండలంలో జరుగుతున్న అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి మాలేపాటి సోదరులకు పిలుపునిచ్చారు. శనివారం మనుబోలుపాడు లోని వారి నివాసంలో జరిగిన విలేఖరుల సమావేశంలో రవికుమార్ చౌదరి మాట్లాడుతూ గత వారం రోజులుగా డీఆర్ ఛానల్ పనులపై మాలేపాటి సోదరులు చేస్తున్న ఆరోపణలపై స్పష్టతనిచ్చారు. 2018లో డీఆర్ ఛానల్ టెండర్ పిలవబడగా, సుబ్బనాయుడు ఆ టెండర్‌లో పాల్గొన్నారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక రివర్స్ టెండరింగ్‌లో 4.16 శాతం తక్కువ బిడ్ వేసి కేఎంఆర్ మధు రెడ్డి పనిని తీసుకున్నారన్నారు. ఆ కాలంలో బిల్లులు రాకపోవడంతో ఉద్దేశ్యపూర్వకంగా పనులు నిలిపివేశారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కాంట్రాక్టర్‌ను పిలిపించి బిల్లులు చెల్లించే చర్యలు చేపట్టగా, అవసరమైతే స్వంత నిధులతోనైనా పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే ముందుకు వచ్చారని వెల్లడించారు. దీంతో ఐదు నెలల్లో 85 శాతం వరకు పనులు పూర్తయ్యాయన్నారు. మాలేపాటి సోదరులు ఐదు నెలల తర్వాత పనుల నాణ్యతపై అవినీతి ఆరోపణలు చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. వారు కాలువ వద్ద భూముల ఆక్రమణ చేపట్టారని, 3 ఎకరాల శివాయి ఆక్రమణ చేపట్టారని సర్వే నివేదికను వెల్లడించారు. సుబ్బనాయుడు, రవీంద్ర నాయుడు కుటుంబాలు కమిషన్లతో లాభపడినట్లు రవికుమార్ ఆరోపించారు. బిఎంఆర్ ఫ్యాక్టరీ భూమి, ఇతర డీలింగ్స్‌లో డబ్బులు తీసుకున్న విషయాలు గుర్తు లేవా? అని అన్నారు. దగదర్తి మండలంలో ఇప్పటికే రూ.150 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎమ్మెల్యే పనితీరును దెబ్బతీయాలనే ఉద్దేశంతో మాలేపాటి సోదరులు బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. సొంత పట్టా భూములు అవసరం లేదని, కాలువ వద్ద ఆక్రమించిన శివాయి భూములు ఇస్తే సరిపోతుందని తెలిపారు. అంతేకాకుండా దగదర్తి - బుచ్చి రోడ్డుకు అవసరమైన పొలాన్ని రోడ్డుకు అందజేసి పోతున్న ప్రాణాలను కాపాడాలని కోరారు. ఇకపై అసభ్య పదజాలం వాడితే మాలేపాటి రవీంద్రపై తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వింజం కొండప నాయుడు, జలదంకి శ్రీహరి నాయుడు, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సినిమా



## హీరో శ్రీకాంత్ కూతురు మేధ ఇప్పుడేం చేస్తుందో తెలుసా.. ?

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేశారు హీరో శ్రీకాంత్. లవ్, ఫ్యామిలీ డ్రామాలతో జనాలను ఆకట్టుకున్నారు. అప్పట్లో వరుస హిట్లతో సత్తా చాటారు. ఇప్పుడు సహయ నటుడిగా రాణిస్తున్నారు. యంగ్ హీరోల చిత్రాల్లో క్యారెక్టర్ రోల్స్, విలన్ రోల్స్ పోషిస్తున్నారు. మరోవైపు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా తెరంగేట్రం చేశారు. నటుడిగా విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం రోషన్ సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నారు. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి క్రేజ్ సంపాదించుకున్నారు రోషన్.ఇదిలా ఉంటే.. ఇప్పుడు శ్రీకాంత్ తనయ మేధా గురించి తెగ సెర్చ్ చేస్తున్నారు జనాలు. ప్రస్తుతం ఆమె ఏం చేస్తుందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం తన ఫ్యామిలీతో కలిసి తిరుమలకు వెళ్లారు శ్రీకాంత్. ఆ సమయంలో అందరి దృష్టిని ఆకర్షించింది మేధ. చీరకట్టులో సింపుల్ లుక్ లోనే ఎంతో అందంగా కనిపించింది. దీంతో ఆమె హీరోయిన్లకు మించిన అందంతో కట్టిపడేస్తుందని కామెంట్స్ చేశారు.అయితే మేధా ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ 4వ సంవత్సరం చేస్తుందని సమాచారం. తాను విదేశాల్లో చదువుకుని ఉద్యోగం చేస్తుందట. సినిమాల్లోకి రావాలనే ఆసక్తి.. నటించాలనే ఇంట్రెస్ట్ తనకు లేవట. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత సినిమా గురించి ఆలోచించనుందట. మేధ చిన్నప్పుడే నృత్యం నేర్చుకుంది. అలాగే ఆమె బాస్కెట్ బాల్ క్రీడాకారిణి. ఆమె జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంది.









## రాత్రిపూట పెరుగు తినకూడదా.. తింటే ఏమవుతుంది..?

రాత్రి పెరుగు తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. రాత్రి పెరుగు తినడం వల్ల శరీరం చల్లగా మారుతుంది. దీంతో నిద్ర సరిగా పట్టదు. నిద్రలేమి సమస్య వస్తుంది. రాత్రిపూట శరీరంలో జీవక్రియ కార్యకలాపాలు మందగిస్తాయి. పెరుగు వంటి భారీ శీతలీకరణ ఆహారాలు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. రాత్రిపూట పెరుగు తినడం వల్ల కఫం పెరుగుతుంది. ఉదయం నిద్ర లేచినప్పుడు గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ ఏర్పడుతుంది. రాత్రిళ్లు పెరుగు తింటే గొంతు బిగిసిపోవడం, ఇన్ఫెక్షన్స్ ఇలాంటివి కలిగే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.రాత్రిపూట పెరుగు తినడం వల్ల జలుబు, జ్వరం, దగ్గు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఇది ముఖ్యంగా పిల్లలు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి సమస్యలను కలిగిస్తుంది. కొంతమందికి రాత్రిపూట పెరుగు తిన్న తర్వాత చర్మ అలెర్జీలు, మొటిమలు లేదా దురదలు ఎదురవుతాయి. కీళ్ల నొప్పులతో బాధపడేవారు రాత్రిపూట పెరుగు తిన్న తర్వాత కీళ్ల నొప్పులు పెరగవచ్చు. రాత్రిపూట పెరుగు తినడం వల్ల కలిగే నష్టాలను విస్మరించవద్దు. మంచి ఆరోగ్యం కోసం మీ ఆహారంలో సమతుల్యతను కాపాడుకోండి.

రాత్రిళ్లు పెరుగు తినడం వల్ల కీళ్ల నొప్పులు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి డిన్నర్ సమయంలో పెరుగు తినకూడదు. రాత్రిళ్లు పెరుగు తినడం వల్ల శరీరం బరువుగా అనిపిస్తుంది. నీరసంగా అనిపించడంతో ఇబ్బందికరంగా ఉంటుంది. రాత్రి పెరుగు తింటే ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాస సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాబట్టి రాత్రిళ్లు తినకుండా ఉండడం మంచిది. రాత్రిపూట పెరుగు తింటే శరీరంలో తేమ పెరిగి చర్మంపై ఫంగస్ వచ్చే ఛాన్స్ ఉంది. ఇది ఎలెర్జీకి కారణమవుతుంది.



## వామ్మో.. నల్ల ఉప్పు వాడితే ఇన్ని లాభాలా..?

బ్లాక్ సాల్ట్..ఇది మీకు సాధారణంగా అనిపించవచ్చు. కానీ ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని తెలిస్తే ఆశ్చర్యపోతారు. నల్ల ఉప్పును సాధారణంగా చాట్, సలాడ్‌లలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది వాటి రుచిని పెంచడమే కాకుండా, మీ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి కూడా పనిచేస్తుంది. ఇది అనేక యాంటీఆక్సిడెంట్లతో నిండివున్న పోషకాల నిధిగా పిలుస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ఇందులో ఇనుము, పొటాషియం, ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలు, గ్యాస్, ఆమ్లతను తగ్గించడంలో సహాయపడతాయి.నల్ల ఉప్పు కొంచెం ఘాటైన రుచిని కలిగి ఉంటుంది. దీనిని తరచుగా చాట్ మసాలా లేదా సలాడ్‌లో కలుపుతారు. దీనితో పాటు, రక్తపోటును నియంత్రించడానికి, శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా నల్ల ఉప్పును ఉపయోగిస్తారు. దీని ధర కిలోకు రూ. 90 నుండి రూ. 100 వరకు ఉంటుంది.

నల్ల ఉప్పులో మెగ్నీషియం, విటమిన్లు, ఐరన్, జింక్, సోడియం క్లోరైడ్ ఉంటాయి. దీని వాడకం జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం, గ్యాస్ట్రిక్ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఆకలి లేని వారికి నల్ల ఉప్పు తినడం వల్ల ఆకలి పెరుగుతుంది. ఆహారంలో తెల్ల ఉప్పుకు బదులుగా నల్ల ఉప్పును ఉపయోగించడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె జబ్బులను నివారించవచ్చు. గోరువెచ్చని నీటిలో నల్ల ఉప్పు కలిపి పుక్కిలించడం వల్ల జలుబు, దగ్గు త్వరగా తగ్గిపోతుంది.చెడు కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి కూడా నల్ల ఉప్పు వినియోగం చాలా మంచిది . ఇది కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రతిదీ ఎక్కువగా తీసుకోవడం హానికరం కాబట్టి, పరిమిత పరిమాణంలో తీసుకోండి.

నల్ల ఉప్పులో స్థూలకాయ నిరోధక లక్షణాలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో, మీరు దానిని మీ ఆహారంలో సలాడ్, పానీయం మొదలైన ఏ రూపంలోనైనా చేర్చుకుంటే, అది మీ బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవడం వల్ల శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వేడి నీటిలో నల్ల ఉప్పు కలిపి కాసేపు పాదాలను నానబెట్టడం ద్వారా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం పొందవచ్చు.

## ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్..

ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న హై-వోల్టేజ్ మ్యాచ్ పై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మ్యాచ్ కు సంబంధించి వస్తున్న విమర్శల నేపథ్యంలో, ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. మ్యాచ్ ఆడాలా వద్దా అనే తుది నిర్ణయం పూర్తిగా భారత ప్రభుత్వం, బీసీసీఐ చేతుల్లోనే ఉంటుందని గవాస్కర్ తెలిపారు. ఆసియా కప్ షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి, సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ తో మ్యాచ్ ఆడకూడదని చాలామంది అభిమానులు, మాజీ క్రికెటర్లు డిమాండ్ చేశారు. దీనిపై గవాస్కర్ స్పందిస్తూ, ఆటగాళ్లు కేవలం బీసీసీఐతో ఒప్పందం చేసుకున్న ఉద్యోగులు మాత్రమేనని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వారు ఆడుతున్నారని అన్నారు. "ప్రభుత్వం ఆడమని ఆదేశిస్తే ఆటగాళ్లు ఆడతారు. ఆడవద్దని చెబితే, బీసీసీఐ ఆ నిర్ణయాన్ని అమలు చేస్తుంది. ఈ విషయంలో ఆటగాళ్లకు ఎలాంటి అధికారం ఉండదు. కాబట్టి వారిని నిందించడం అర్థరహితం" అని గవాస్కర్ పేర్కొన్నారు.

ప్రస్తుతం దుబాయ్ లో ఆసియా కప్ 2025 జరుగుతున్న నేపథ్యంలో, భారత్, పాకిస్థాన్ మ్యాచ్ పై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ వివాదాల నడుమ ఆటగాళ్లపై



విమర్శలు ఆపి, జట్టుకు మద్దతుగా నిలవాలని అభిమానులను గవాస్కర్ కోరారు. భారత జట్టు మంచి ఫామ్ లో ఉందని, ఈ టోర్నీలో గొప్ప ప్రదర్శన చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పాకిస్థాన్ పై విజయం సాధించే సత్తా భారత జట్టుకు ఉందని, ముఖ్యంగా యువ ఓపెనర్లు శుభ్ మన్ గిల్, అభిషేక్ శర్మ అద్భుతమైన ఫామ్ లో ఉన్నారని గవాస్కర్ ప్రశంసించారు. వీరు క్రీజులో నిలబడితే పాక్ బౌలర్లకు చుక్కలు చూపిస్తారని, భారీ స్కోరు సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విరాట్ కోహ్లీ లేకపోవడం పాక్ కు కొంత ఉపశమనం కలిగించవచ్చని, అయినప్పటికీ భారత జట్టు బలంగా ఉందని గవాస్కర్ తెలిపారు.

మొత్తంగా, భారత్-పాకిస్థాన్ మ్యాచ్ పై నెలకొన్న ఉద్రిక్తతలకు సంబంధించి, తుది నిర్ణయం ప్రభుత్వానిదేనని గవాస్కర్ మరోసారి స్పష్టం చేశారు. ఆటగాళ్లు తమ పనిని మాత్రమే చేస్తున్నారని, వారిపై అనవసరంగా విమర్శలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు.



## పాకిస్థాన్‌పై ఐదుగురి అరంగేట్రం ఫిక్స్..

క్రికెట్ ప్రపంచంలో, భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ఎల్లప్పుడూ ఉత్కంఠగా మారుతుంది. ఆసియా కప్ 2025లో, మళ్ళీ సెప్టెంబర్ 14న, ఈ రెండు జట్లు తలపడేందుక సిద్ధమయ్యాయి. ఈ టోర్నమెంట్‌లో ఇది టీమిండియాకు రెండవ మ్యాచ్ అవుతుంది. భారత జట్టు సూపర్-4 టికెట్ కోసం చూస్తోంది. రెండు జట్లు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఒకదానికొకటి తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో, టీం ఇండియాకు చెందిన కొంతమంది ఆటగాళ్ల ప్రత్యేక అరంగేట్రం చూడొచ్చు.

పాకిస్తాన్ పై 5 అరంగేట్రాలు ఖాయం..!

ఈసారి భారత జట్టులో పాకిస్తాన్‌తో ఒక్క టీ20 అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడని ఎనిమిది మంది ఆటగాళ్ళు ఉన్నారు. ఈ ఆటగాళ్లు శుభ్‌మాన్ గిల్, సంజు శాంసన్, జితేష్ శర్మ, రింకు సింగ్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా. ఇటువంటి పరిస్థితిలో, ఈసారి భారతదేశంలోని చాలా మంది ఆటగాళ్ళు పాకిస్తాన్‌తో మొదటిసారి టీ20 మ్యాచ్ ఆడబోతున్నారు. భారత జట్టు చివరి మ్యాచ్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌తో ఆడితే, అప్పుడు ఐదుగురు ఆటగాళ్ళు పాకిస్తాన్‌తో టీ20 అరంగేట్రం చేయడం ఖాయం.యూఏఈతో ఆడుతున్న టీమిండియా ప్లేయింగ్ 11 లో, శుభ్‌మాన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్, కుల్దీప్ యాదవ్ పాకిస్తాన్‌తో ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడని ఐదుగురు ఆటగాళ్ళు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్ పాకిస్తాన్‌తో ఏ అంతర్జాతీయ మ్యాచ్ ఆడలేదు. అయితే, శుభ్‌మాన్ గిల్, కుల్దీప్ యాదవ్ పాకిస్తాన్ జట్టుతో జరిగిన వన్డే మ్యాచ్‌లలో పాల్గొన్నారు.

ఏడుగురు ఆటగాళ్లకు పాక్‌తో ఆడిన అనుభవం..

పాకిస్థాన్‌తో టీ20 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా జట్టులో మొత్తం ఏడుగురు ఆటగాళు ఉన్నారు. ఈ ఏడుగురు ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దుబే, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి. వీరిలో, అర్ష్‌దీప్ సింగ్ మాత్రమే టీమిండియా చివరి మ్యాచ్‌లో ప్లేయింగ్ 11లో భాగం కాలేదు. ఇటువంటి పరిస్థితిలో, అతను ప్లేయింగ్ 11లోకి ప్రవేశిస్తాడా లేదా అనేది ఇప్పటికీ పెద్ద సస్పెన్స్.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..